తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము

గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాఘ వేంద్ర సింగ్ చౌహాన
మరియు
గౌరవనీయులైన న్యాయమూర్తి ఏ.అభిషేక్ రెడ్డి

ఎఫ్.సి.ఎ.నెంబరు.155/2017 లోని ఐ.ఏ.నెంబరు.1 మరియు 3/2019

తేదీ: 16.10.2019
మధ్య:

రామ్ గోపి కృష్ణ ..... అప్పీలుదారుడు

మరియు.

రామ సునీత @నాగుల సునీత .. ప్రతివాది

అప్పీలుదారు తరపు న్యాయవాది: శ్రీ పెరి ప్రభాకర్

ప్రతివాది తరపు న్యాయవాది: శ్రీ . బి. రంగనాథ్ రావు

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది: –

ఉమ్మడి తీర్పు *:(గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాఘువేంద్ర సింగ్ చౌహాన్ ద్వారా)*

అప్పీలుదారుడు రామగోపికృష్ణ, మరియు ప్రతివాది రామ సునీత @ నాగుల సునీత ఇద్దరు ఈ కోర్టు ముందు హాజరు అయినారు.తమ గుర్తింపును నిరూపించడానికి వారు తమ ఆధార్ కార్డులను సమర్పించారు.వారి యొక్క న్యాయవాదులచే కూడా వారు గుర్తించబడినారు.

2. అప్పీలుదారుడు ఫ్యామిలీ కోర్టు, వరంగల్, వారి ఉత్తర్వులు తేది. 31-12-2016 నాటి తీర్పు యొక్క చట్టబద్ధతను సవాలు చేయచున్నాడు. సదరు గౌరవ ఫ్యామిలీ కోర్టు, అప్పీలుదారుడు వేసిన విడాకుల పిటిషన్ ను కొట్టి వేయడం జరిగినది.అయితే, ప్రస్తుత అప్పీలు పెండింగులో ఉన్న సమయములో, కక్షిదారులు ఒక రాజీని కుదుర్చుకొనడమైనదిసదరు రాజీ షరతులను కక్షిదారులు

ఐ.ఏ.నెంబరు.1/2019 ద్వారా సమర్పించినారు. వాటిని రికార్డులోనికి తీసుకొనుటకు సమ్మతించడమైనది.సదరు రాజీషరతులు ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఎ. రెండవ పార్టీ ఆమె పరిహారములు అన్నియు స్నేహ పూర్వకంగా పరిష్కారము కొరకు అంగీకరించినారు. అవి భర్త దగ్గర ఉన్న వస్తువులు మరియు అత్త ఇంటిలోని వస్తువులు,మరియు ఆమె శాశ్వత భరణము మరియు నిర్వహణ మొదలైనని, మరియు ఆమె ఒప్పందములలోని 6వ నిబంధనలో పేర్కొనిన దాని కంటే ఎక్కువ మొత్తాన్ని,భర్తకు మొదటి పార్టీకి వ్యతిరేకముగాపరిహారాన్ని కోరడం లేదు. ఎటువంటి పరిహారములు ఇపుడు గాని,భవిషత్తులో గాని చేయరు.

బి. హిందూ వివాహచట్టం 1955 ప్రకారము ఉన్నత న్యాయస్థానము ,హైదరాబాద్ నందు దాఖలు కాబడి పెండింగులో ఉన్న ఎఫ్.సి.ఏ.155/2017లో ఈ రాజీ మెమోతో పాటు వారు పరస్పర అంగీకారముతో విడాకుల పిటిషన్ దాఖలు చేయుటకు సమ్మతించినారు. ఇరు పార్టీల వారు ఉన్నత న్యాయస్థానము ముందు హాజరై సదరు పరస్పర అంగీకార విడాకుల కోసం చెప్పిన దరఖాస్తు దాఖలు చేయుట కొరకు ఒప్పుకోనినారు.

సి. భార్య భర్తలు తాము ఎటువంటి దావా, పిటిషన్ లేదా ఫిర్యాదు మొదలైన వాటిని దాఖలు చేయవద్దని అంగీకరిస్తున్నారు, లేదా భవిష్యత్తులో ఒకరిపై ఒకరు లేదా ఒకరి కుటుంబ సభ్యులపై ఎటువంటి చట్టపరమైన చర్యలు భవిష్యత్తులో చేయవద్దని అని అంగీకరించుచున్నారు, మరియు పిటిషన్లు, ఫిర్యాదులు పెడింగులో లేవని ఇరు పార్టీల వారు అంగీకరించుచున్నారు. ఈ విషయమై ఏదైనా కోర్టు లేదా ఆధారిటీ ముందు సి.సి.నెం.600/2014 వరంగల్ –I అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ లో ఉన్న డి.వి.సి. నెం.18/2015 తప్ప మరి ఎక్కడ ఏమిలేవు అని తెలియజేయుచున్నారు.

డి. ఈ సెటిల్మెంట్ డీడ్ మార్పు చేయలేనిది మరియు ప్రశ్నించలేనిది అని ఇరు పార్టీలు అంగీకరించుచున్నవి ఈ రాజీ మెమో అన్ని విషయాలలో చట్టబద్ధమైన, చెల్లుబాటు అయ్యే,కట్టుబడి మరియు అమలు చేయగలదిగా ఉండునని, రెండు పార్టీలు అంగీకరిస్తాయి,భవిష్యత్తు లో ఎటువంటి దావా ఉండదు, ఒకరిపై ఒకరు వ్యతిరేకముగా వివాదం చేసుకోరు.

ఇ. వారి వివాహబంధములో తేది.12-06-2013లో పుట్టిన మగ పిల్లవాడు మాస్టర్

హేమంత్ సాయికి ఈ మెమరాండమ్ క్లాజు 6లో పొందుపరచిన దాని ప్రకారము అతని నిర్వహణ వారి అదుపులోనే ఉండును.

ఎఫ్. భార్య/రెండవ పార్టీకి చెల్లించవలసిన శాశ్వత భరణం/ పరిహారం, మరియు మాస్టర్ హేమంత్ సాయి నిర్వహణతో సహా, భార్య యొక్క అన్ని పరిహారములను రూ. 5,00,000/- గా నిర్ణయించడమైనది శాశ్వత భరణం కొరకు మరియు మొదటి పార్టీ తల్లి దండ్రులకు వ్యతిరేకముగా ఉన్న అన్ని దావాల క్రింద పైన పేర్కొన్న మొత్తాన్ని అందుకున్నట్లు రెండవ పార్టీ ధృవీకరించుచున్నది. మొదటి పార్టీకి మరియు మొదటి పార్టీ కుటుంబ సభ్యులకు వ్యతిరేకముగా, ఎటువంటి షరతులు లేకుండ చట్ట ప్రకారం డి.వి.సి. యొక్క చర్యలను మూసివేయడానికి రెండవ పార్టీ అంగీకరించినది.

జి. ఇరుపార్టీలు, మాస్టర్ హేమంత్ సాయి క్షేమం కోరి, అతనిని రెండవ పార్టీ సంరక్షణలో ఉంచుకొనుటకు అంగీకరించినారు.ఇంకను ఇరు పార్టీలు అంగీకరించినది ఏమనగా, ఏ సమయంలో నైన 2వ పార్టీ మాస్టర్ హేమంత్ సాయి సంరక్షణలో ఉండాలని అనుకోకపోతే, వెంటనే 1వ పార్టీ అతనిని సంరక్షణలోనికి తీసుకొని పిల్లవాడిని సాధ్యమైనంత వరకు ఉత్తమ పద్ధతిన సంరక్షణలో ఉంచుకోవాలని ఇరుపార్టీలు అంగీకరించినాయి.

హెచ్. పరస్పర అంగీకారముతో, ఉన్నత న్యాయస్థానము ,హైదరాబాదులో వివాహం

రద్దు చేయాలన్న డిక్రీ మంజూరు చేయడంపై , ఇరుపార్టీలకు తమకు నచ్చిన విధముగా తిరిగి వివాహము చేసుకొనే హక్కు ఉన్నది.

ఐ. పెద్దల సమక్షములో వస్తుమార్పిడులు మరియు డబ్బులు విషయమై అన్ని

విషయాలు మార్పిడి చేయబడినవి, మరియు ఒకరి మీద ఒకరికి ఎటువంటి హక్కులు లేవు.

జె. రెండు పార్టీలు ఒకరి గోప్యతను ఒకరు గౌరవించడానికి అంగీకరిస్తాయి. మరియు

ఇరుపార్టీల వారికి సంబంధించిన వ్యక్తి గత సమాచారాన్ని,ఫోటోలు,లేఖలు

కార్డులు, గోప్యంగా ఉన్న ఏదైనా సమాచారాన్ని తిరిగి ఇస్తాయి, చట్ట ప్రకారం

శిక్షర్హమైన వాటిని ఎటువంటి విధంగానైన ఒకరిపై ఒకరు ఉపయోగించకూడదు.

కె. వివాహ రద్దుపై ముందుగా వ్రాసిన రాజీ నిబంధనలను ఇరు పార్టీలు తమ

పూర్తి సంతృప్తిని నమోదు చేస్తాయి.

ఎల్. రెండవ పార్టీ ఎటువంటి షరతులు లేకుండా, ఐదవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, వరంగల్ కోర్టులో ఉన్న సి.సి.నెంబరు.600/2014 ను ఉపసంహరించు కోవడానికి అంగీకరించినది. మొదటి పార్టీ మరియు మొదటి పార్టీ తల్లిదండ్రులకు వ్యతిరేకంగా డి.వి.సి 18/ 2015 లో విచారణ ప్రకారం ఇవ్వబడిన అన్ని వాదనలను రెండవ పార్టీ మన్నించింది.ఇంకను,రెండవ పార్టీ డి.వి.సి. యొక్క చర్యలను మూసివేయడానికి అంగీకరించినది. మొదటి పార్టీకి మరియు మొదటి పార్టీ తల్లిదండ్రులకు వ్యతిరేకముగా మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వరంగల్ లో ఉన్న డి.వి.సి.18/2015లో ఉన్న మిసిలేనియస్ పిటిషన్ ను ఎటువంటి షరతులు లేకుండా మూసివేయుటకు అంగీకరించినది.

3. 3. ఇరుపార్టీలు హిందు వివాహ చట్టం లోని సెక్షన్ 13-బి క్రింద ఈ కోర్టులో దాఖలు చేసిరి. ఇరుపార్టీలు అట్టి అప్లికేషన్ నెంబరు.3/2019లో తప్పని సరిగా పాటించవలసిన చట్టపరమైన కాలపరిమితిని మాఫీ చేయవలసినదిగా కొరడమైనది. కక్షిదారులు వారి సమస్యను పరిష్కరించికొనిన వాస్తవమును పరిగణలోనికి తీసుకొని సెక్షన్-13-బి హిందూ వివాహ చట్టము నందు సూచించిన చట్టబద్ధమైన కాల పరిమితిని మాఫీ చేయడమైనది.

4. 4. ఇరువర్గాలు పరస్పర అంగీకారముతో, విడాకులు తీసుకొనుటకు ఒప్పుకున్న విషయమును పరిగణలోనికి తీసుకొని, తేది.08-08-2012లో జరిగిన వారి వివాహము రద్దు గావించబడినది. సదరు నిబంధనలతో ఉన్న రాజీప్రకారం డిక్రీని తయారు చేయవలసినదిగా రిజిస్ట్రీని ఆదేశించడమైనది.

5. 5. అప్పీలు పరిష్కరించబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి కూడా  మూసివేయబడతాయి.

(రాఘవేంద్ర సింగ్ చౌహాన్  ప్రధాన న్యాయమూర్తి)

(ఎ. అభిషేక్ రెడ్డి, న్యాయమూర్తి)

అక్టోబర్ 16, 2019.